తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 22 సంచిక : 268 | గురువారం సెప్టెంబర్ 05 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

వరద ప్రాంతాలకు పార్టీ కార్యకర్తలను తరలించాలి !

7 లో..

ఇదండీ..కబురు..



## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

## ముగ్గురు హైదరాబాద్ వాసుల దుర్మరణం

కబురు న్యూస్,అమెరికా సెప్టెంబర్ 04

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం అన్నాలోని రోడ్డు నం.75లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు భారతీయులు మృతిచెందారు. వీరిలో ముగ్గురు హైదరాబాద్‌కు చెందిన వారు కాగా.. మరొకరు తమిళనాడు వాసి. శుక్రవారం చోటుచేసుకున్న ఈ ప్రమాదం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



2లో..

## గోదావరి డేంజర్ బెల్స్.. ప్రమాద హెచ్చరిక జారీ



2లో..

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 04

తెలుగు రాష్ట్రాల్లో కొద్ది రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. ఇక, ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద ఉధృతి పెరిగింది. దీంతో, అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

వాయుగుండం ఎఫెక్ట్‌తో తెలంగాణ, ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. మరోవైపు.. వర్షాల నేపథ్యంలో గోదావరిలో వరద ఉధృతి పెరిగింది. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం 43 అడుగులకు చేరుకుంది. వరద నీరు పెరగడంతో అలర్ట్ అయిన అధికారులు మొదటి

### వరద బాధితులకు బీఆర్ఎస్ నేతల

## జీతం విరాళం

కబురు న్యూస్,సిద్దిపేట సెప్టెంబర్ 04



'ఖమ్మం వరద బాధితులకు సహాయం చేయడానికి అందరు ముందుకు రావాలి. సిద్దిపేట మున్సిపల్ కమిషర్ రూ.11 వేల విరాళం ఇచ్చారు. రేపు సిద్దిపేట నుంచి వెళ్లే సరుకులను ఖమ్మం వరద బాధితుల ఇంటింటికి అందిస్తాం. 6 లారీల్లో ఖమ్మంకు సరుకులను పంపుతున్నాం. రాష్ట్రంలో వరదలు వచ్చాయి. నేను ఖమ్మం వెళ్ళాను. వరద బాధితులు 24 గంటలు నీటిలో ఉన్నారు. వాళ్ళను చూస్తే నా కళ్లలో నీళ్లు వచ్చాయి. వాళ్లకు ఏమి లేవు. అన్నీ కొట్టుకుపోయాయి. వాళ్లకు మన సిద్దిపేట నుంచి 500 గ్రాసరి కిట్లు పంపించడానికి అమర్ నాథ్ సేవా సమితి ముందుకు వచ్చింది. అమర్‌నాథ్ సేవా సమితికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సిద్దిపేట నిలయం. చెరువులను కాపాడం మన అందరి బాధ్యత. ఆకర్షణ కన్నా ఆధ్యాత్మికత ముఖ్యం..మట్టి వినాయకులను పూజిద్దాం'అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# హైడ్రా పేరుతో బెదిరింపులపై కఠిన చర్యలు

- వసూళ్లకు పాల్పడితే నేరుగా జైలుకే పంపిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రంగా హెచ్చరిక
- అమీన్‌పూర్‌లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

కబురు న్యూస్,బ్యూరో చీఫ్ హైదరాబాద్

హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే జైలుకు పంపిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యకర్తల ముసుగులో బిల్డర్లను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రాలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నట్లు బెదిరిస్తున్నారని చెప్పారు. తమ విభాగాన్ని నీరుగార్చే ప్రయత్నాలు, తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో డబ్బు వసూళ్లకు పాల్పడిన విప్లవ్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సోషల్ వర్కర్ ముసుగులో హైడ్రా పేరు చెప్పి రూ. 20 లక్షలు ఇవ్వాలని బిల్డర్లను డిమాండ్ చేసిన వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సాయివిల్లాస్ రోడ్డులో ఎంసీఆర్ఓ ప్రాజెక్ట్ పేరుతో జూబ్లీహిల్స్ కు చెందిన బిల్డర్లు



మిగతాది 2లో

వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్‌రెడ్డి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, అపార్ట్‌మెంట్ పెద్దచెరువు నాలా బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందని, అదే కాలనీలో అద్దెకు ఉండే ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్‌సిన్హా కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ప్లాట్లు చూసేందుకు వచ్చే కస్టమర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడు.

### సోషల్ వెల్ఫేర్ లో పనిచేస్తున్న

## 6,200 మంది తొలగింపు

### ఇది దుర్మార్గపు చర్య అంటూ హరీష్ రావు విమర్శలు

కబురు న్యూస్, హైదరాబాద్,సెప్టెంబర్4




సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పనిచేస్తున్న 6,200 మంది పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలును ఏకకాలంలో విధుల నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దీన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మూడు నెలలుగా జీతాలు చెల్లించరు. ఇదేంటని అడిగినందుకు ఉద్యోగాల నుండి తొలగిస్తారు.. ఇదేనా మీ ప్రజా పాలన? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం? అని నిలదీశారు. విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లను తొలగించి వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బతుకులను ఆగం చేశారని మండిపడ్డారు. మరోవైపు మీ నిర్లక్ష్య, అర్థం లేని నిర్ణయం వల్ల వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లు, డీఈవోలను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గొప్ప మనసు..

## మొత్తంగా రూ. 6 కోట్ల విరాళం



2 లో

కబురు న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 04

**ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిజమైన బాహుబలి అనిపించుకున్నారు. వరద బాధితులకు భారీ మొత్తాన్ని విరాళంగా అందించారు.**

## మేడారం అడవుల్లో టోర్నడోల బీభత్సం

## 50 వేలకు పైగా చెట్లు నేలమట్టం

కబురు న్యూస్, ములుగు,సెప్టెంబర్4



మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్ద ఎత్తున గాలిదుమారం, సుడిగాలులు బీభత్సం సృష్టించడంతో మహావృక్షాలు కిందకూలాయి. ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50 వేలకు పైగా చెట్లు నేలమట్టమయ్యాయి. ఈ నెల 1వ తేదీన పరిశీలనకు వెళ్లిన అధికారులు సుడిగాలి బీభత్సానికి చెట్లు కూలడం చూసి స్థానికులు ఉలిక్కిపడ్డారు. టోర్నడోల కారణంగానే ఈ చెట్లు కూలి ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వృక్షాలు కూడా నేలకు ఒరగడాన్ని బట్టి కనీసం గంటలకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వచ్చి ఉంటాయని తెలిపారు. అయితే 50 వేలకు పైగా చెట్లు కూలిపోవడంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గొప్ప మనసు.. మొత్తంగా రూ.6 కోట్ల

మొదటిపేజీ తరువాయి
ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరో కోటి చొప్పున రెండు కోట్లు విరాళంగా అందించిన పవన్ కల్యాణ్.. తాజాగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద ముంపు బారిన పడ్డ 400 పంచాయతీలకు.. ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.4 కోట్లు విరాళం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో మొత్తంగా ఆయన చేసిన సాయం రూ.6 కోట్లకు చేరింది. ఇప్పటివరకు ఇంత మొత్తంలో ఎవరూ అందించలేదు.ద్రప్రస్తుతం పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అలాగే, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా మరియు పంచాయతీరాజ్ మంత్రిగా రాష్ట్రంలోని ప్రతి వరద ప్రభావిత ప్రాంతం వద్ద సహాయక చర్యలను పర్యవేక్షిస్తుండంతో పాటు, ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, ఇప్పటివరకు ఇండస్ట్రీ నుంచి తెలుగు రాష్ట్రాలకు భారీ మొత్తంలో సాయం అందింది. ప్రభాస్ సైతం రెండు కోట్లు అందించారు. మెగాస్టార్ చిరంజీవి కోటి, జూనియర్ ఎన్టీఆర్ కోటి, మహేశ్ బాబు కోటి, అల్లు అర్జున్ కోటి సహా అనేక మంది విరాళాలు ప్రకటించారు.

## సంపాదకీయం

# మళ్లీ మంటలు



మూడు నెలలుగా కాస్తంత ప్రశాంతత నెలకొన్నట్టుందనుకొనే లోగా కథ మళ్ళీ మొదటి కొచ్చింది. మణిపుర్‌లో శాంతి మూణ్ణాళ్ళ ముచ్చటే అయింది. కల్లోలిత ఈశాన్య రాష్ట్రంలో మెయితీల ప్రాబల్య మున్న కొన్ని ప్రాంతాల్లో ఆది, సోమవారాల్లో మునుపెన్నడూ లేని డ్రోన్ దాడులతో దేశం ఉలిక్కి పడింది. ఇప్పటి దాకా భావిస్తున్నట్టు ఇది కేవలం రెండు వర్గాల మధ్య జాతి, మతఘర్షణలే అనుకోవడానికి వీల్లేదని తేలిపోయింది. ముందుగా వేసుకున్న ఒక పథకం ప్రకారం, వ్యవస్థీకృతంగా సాగిస్తున్న యుద్ధనేరాల స్థాయికి దాడులు చేరిపోయాయి.మణిపుర్‌లో ఘర్షణలు తగ్గిపోయాయంటూ ప్రధాని మోదీ చెప్పిన మాటల్లో పస లేదని క్షేత్రస్థాయి సంఘటనలతో స్పష్టమైంది. పైగా భారత భూభాగం లోపలే, సాక్షాత్తూ దేశ పౌరులపైనే ఇలా సైనిక వ్యూహంతో డ్రోన్ దాడులు మొత్తం ఈ ప్రాంతాన్నే భయంలోకి నెట్టి, అస్థిరపరచే కుట్రగా కనిపిస్తోంది. మయన్మార్‌లో జుంటాపై ప్రజాస్వామ్య అనుకూల వేర్పాటువాదులు సాగించే ఈ యుద్ధతంత్రం ఇక్కడ దర్శన మివ్వడం సరిహద్దుల ఆవల ప్రమేయాన్ని చూపుతోంది. ఇది ఆందోళనకరమైన పరిణామం.అత్యాధునిక సాంకేతిక జ్ఞానంతో కూడిన డ్రోన్ల ద్వారా తీవ్రవాదులు రాకెట్ చోదిత గ్రెనేడ్లను ప్రయోగించడంతో ఆదివారం పలువురు గాయపడ్డారు. సోమవారం సైతం మరో గ్రామంపై ఇదే పద్ధతిలో డ్రోన్ దాడులు జరిగాయి. మణిపుర్‌లో హింస కొంతకాలం నుంచి ఉన్నదే అయినా, ఇలా పౌరులపై డ్రోన్లతో బాంబులు జారవిడవడం ఇదే తొలిసారి. అదీ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు వ్యతిరేకంగా గిరిజనుల ఆధిక్యం ఉన్న కొన్ని జిల్లాల్లో కుకీ %–% జో వర్గాలు నిరసన ప్రదర్శనలు జరి పిన మర్నాడే ఈ ఘటనలు జరగడం గమనార్హం. యుద్ధాల్లో వాడే ఇలాంటి వ్యూహాలను ఇలా అనూహ్యంగా అందరిపై ప్రయోగించి, ఉద్రిక్తతల్ని పెంచినది కుకీలే అన్నది పోలీసుల ఆరోపణ.అదెలా ఉన్నా, ఇది మన నిఘా సంస్థల వైఫల్యానికీ, తీవ్రవాదుల కట్టడిలో మన భద్రతాదళాల వైఫల్యానికీ మచ్చుతునక. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రభుత్వం మణిపుర్‌లో జరిగిన డ్రోన్ దాడులను నిశితంగా అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. తీవ్ర వాదులు ఎలాంటి డ్రోన్లను వాడారన్నది మొదలు పలు అంశాలను ఈ కమిటీ నిశితంగా పరిశీలించనుంది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టా లన్న దానిపై నివేదిక సమర్పించనుంది.అయితే గతేడాది మేలో మొదలైన హింసాకాండ చివరకు ఈ స్థాయికి చేరిందంటే, ఇప్పటికీ చల్లారలేదంటే తప్పు ఎక్కడున్నట్టు? ఉద్రిక్తతల్ని చల్లార్చి, విభేదాలు సమసిపోయేలా చూడడంలో స్థానిక పాలనా యంత్రాంగం ఇన్ని నెలలుగా విఫలమైందన్న మాట. కొండ ప్రాంతాలకూ, లోయ ప్రాంతాలకూ మధ్య బఫర్ జోన్లు పెట్టి, భద్రతాదళాల మోహరింపుతో శాశ్వతంగా శాంతి భద్రతల్ని కాపాడగలమని పాలకులు భావిస్తే పిచ్చితనం.అసమర్థ పాలనతో పాటు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాత్రం కుర్చీ పట్టుకొని వేలాడుతూ, ఆ మధ్య కూడా గొప్పలు చెప్పారు. తాము నియమించిన శాంతిదూతలు గణనీయమైన పురోగతి సాధించారనీ, ఆరు నెలల్లో శాంతి తిరిగి నెలకొంటుందనీ ఊదరగొట్టారు. ఆ మాటలన్నీ నీటిమూటలేనని తాజా ఘటనలు ఋజువు చేశాయి. పైపెచ్చు, తాజాగా ఆధునిక సాంకేతికత సాయంతో, అత్యాధునిక ఆయుధాలతో సాగుతున్న దాడులను బట్టి చూస్తే, కొన్ని వర్గాలకు దేశం వెలుపల నుంచి అన్ని రకాల వనరులు అందుతున్నట్టు అనుమానం బలపడుతోంది. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికే ముప్పుగా పరిణమించే ఇలాంటి పరిస్థితుల్లో పాలకులు కుంభకర్ణ నిద్ర పోతే పెను ప్రమాదం. శతాబ్దాలుగా అనేక సంక్షోభాలను ఎదుర్కొని, తమ మట్టినీ, మనుగడనూ కాపాడుకొన్న చరిత్ర మణిపుర్ ప్రజలది. అలాంటి ప్రాంతాన్ని పేరుకు మాత్రమే భారత్‌లో భూభాగంగా చూడక, ఆ ప్రాంత ప్రజల బాగోగులు, అక్కడి శాంతి సుస్థిరతలు తాము పట్టించుకుంటామని పాలకులు నిరూపించుకోవాల్సిన సమయమిది. 2023 నుంచి కుకీలు, మెయితీల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం అట్టుడుకుతోంది. ఎక్కడ ఏ వర్గం ప్రాబల్యం ఎక్కువగా ఉంటే, అక్కడ అది ఆ వర్గపు అడ్డాగా ఇప్పటికే మణిపుర్ అనేక జోన్లుగా అనధికారంగా చీలిపోయింది. ఇంటిలోని ఈ గుండెల మీద కుంపటి చాలదన్నట్టు, ఆ పక్కనే మన దేశానికి సరిహద్దులు సైతం అంతే ఉద్రిక్తంగా తయారయ్యాయి. జుంటాకూ, తిరుగు బాటుదారులకు మధ్య ఘర్షణలతో మయన్మార్ రగులుతోంది. ఇటీవలి రాజకీయ సంక్షోభంతో పొరుగున బంగ్లాదేశ్‌తో వ్యవహారం అస్తుబిస్తుగా ఉంది. ఈ గందరగోళ భూభౌగోళిక వాతావరణం మణిపుర్ వ్యవహారాన్ని మరింత సున్నితంగా మార్చేస్తోంది. అంతా బాగానే ఉందనడం మాని, ఇప్పటికైనా బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ తాము అనుసరిస్తున్న ధోరణిని పునస్సమీక్షించుకోవాలి. మణిపుర్ మరో యుద్ధభూమిగా మిగిలిపోకూడదనుకుంటే, మన పాలకులకు కావాల్సింది రాజకీయ దృఢసంకల్పం, చిత్తశుద్ధి. దేశ అంతర్గత భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదాన్ని గమనించి, తక్షణ నష్టనివారణ చర్యలు చేపట్టాలి. ఏ ఒక్క వర్గానికో కొమ్ము కాయడం మాని, పెద్దన్న తరహాలో అన్ని వర్గాల ప్రజల మధ్య స్నేహ సౌహార్ద్రాలు నెలకొనేలా నిజాయతీగా కృషి చేయాలి. సంబంధిత వర్గాలన్నిటితో రాజకీయ చర్చలు సాగించాలి. ఘర్షణల్ని పెంచిపోషిస్తున్న అంతర్లీన అంశాలను గుర్తించి, వాటిని ముందుగా పరిష్కరించాలి. తాత్కాలిక సర్దుబాటు కాక శాశ్వత శాంతిస్థాపనకై చర్చించాలి. ఇప్పటికైనా పాలకులు వివేకాన్ని చూపగలిగితే, మణిపుర్‌ను మంటల్లో నుంచి బయటపడేయవచ్చు. లేదంటే దేశమంతటికీ కష్టం, నష్టం.

### అమెరికాలో రోడ్డు ప్రమాదం..

## ముగ్గురు హైదరాబాద్ వాసుల దుర్మరణం

మొదటిపేజీ తరువాయి
మృతుల్లో హైదరాబాద్‌కు చెందిన ఆర్యన్ రఘునాథ్, ఫరూఖ్, లోకేశ్ పాలచర్ల, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్ ఉన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. కార్ పూలింగ్ ద్వారా ఈ నలుగురు బెన్‌టోన్‌విల్లె ప్రాంతానికి వెళ్లేందుకు ఒకే వాహనంలో ఎక్కారని తెలిపారు. వరుసగా 5 వాహనాలు ఒకదానినొకటి అతివేగంగా ఢీకొనడంతో ప్రమాదం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. డల్లాస్‌లో బంధువును కలిసి ఇంటికి వెళ్తున్న ఆర్యన్ రఘునాథ్, భార్యను కలిసేందుకు లోకేశ్, యూనివర్సిటీకి వెళ్తున్న దర్శిని వాసుదేవన్, ఫరూఖ్ ఈ కారులో ఎక్కారు. వీరు ప్రయాణిస్తున్న వాహనానికి మంటలు అంటుకోవడంతో బయటకు రాలేకపోయినట్లు తెలుస్తోంది. వీరి మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా కాలిపోవడంతో కార్ పూలింగ్ యాప్‌లో నమోదైన వివరాల ఆధారంగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. వీరి మృతిపై స్నేహితులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## గోదావరి డేంజర్ బెల్స్.. ప్రమాద హెచ్చరిక జారీ

మొదటిపేజీ తరువాయి
ఇదిలా ఉండగా.. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రేపు వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గోదావరి వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక, ఇప్పటికే తాజాగా కురిసిన వర్షం కారణంగా ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాలు నీట మునిగాయి. గోదావరి వరద కూడా పెరుగుతున్న క్రమంలో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.ఇక, తూర్పుగోదావరి జిల్లాలో గోదావరిలో వరద పెరుగుతోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద 9.3 అడుగులకు నీటి మట్టం? చేరుకుంది. దీంతో, ఆరు లక్షల 61వేల క్యూసెక్కుల నీరు సముద్రంలో విడుదలవుతోంది. 1800 క్యూసెక్కుల నీరు డెల్టా కాలువలకు సరఫరా అవుతోంది. వర్షాల కారణంగా వరద నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## హైడ్రా పేరుతో బెదిరింపులపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి
సామాజిక కార్యకర్తగా చెప్పుకునే ఆయన పలు ప్రభుత్వ శాఖలకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం ప్రారంభించాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలుమార్లు అమీన్‌పూర్‌లో పర్యటించిన సందర్భంలో ఠంచన్‌గా ప్రత్యక్షమై ఆయనతో ఫొటోలు తీయించుకున్నాడు. గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చిన మరుసటి రోజు బిల్డర్లు రాజేంద్రనాథ్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి లను అశోక్‌నగర్ పిస్తాహౌజ్ వద్దకు పిలిపించి, తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చాలా దగ్గర అని ఫొటోలు చూపించి బెదిరించాడు. అపార్ట్‌మెంట్ కూల్చకుండా ఉండాలంటే తనకు రూ.20 లక్షలు ముట్టచెప్పాలని లేదంటే, పత్రికల్లో వార్తలు రాయించి కూల్చివేయిస్తానన్నాడు. మరోమారు గచ్చిబౌలి ఆఫ్రికన్ కాఫీ హౌజ్ వద్దకు పిలిపించి తక్షణం ఎంతోకొంత డబ్బు ఇవ్వాలని, లేదంటే కూల్చడం ఖాయమని తీవ్రంగా బెదిరించాడు. హైడ్రా కమిషనర్‌తో పాటు గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహతో దిగిన ఫొటోలను చూపించి బ్లాక్‌మెయిల్ చేయడంతో బిల్డర్లు కంగుతిన్నారు. ఇతడి వేధింపులు భరించలేక బాధితులు అమీన్‌పూర్ పోలీసస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అమీన్‌పూర్ ఎస్‌ఐ టి.విజయరావు తెలిపారు.

## వరదప్రాంతాల్లో అంబులెన్సులు

- ప్రతి గ్రామ సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్
- ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలు
- చనిపోయిన వారిని గుర్తించి కుటుంబాలకు అప్పగింత
- లోకేశ్‌కు బుడమేరు రక్షణ బాధ్యతల పర్యవేక్షణ
- మంత్రులు,అధికారులు, కలెక్టర్లతో సిఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరఫునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరఫున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలని చంద్రబాబు తెలిపారు. మరోవైపు అకాల వర్షాలు వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బుడమేరుకు గండ్లు పడిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు అధికారులు ఉపక్రమించారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో కవులూరు, ఈలప్రోలు రాయనపాడు, సింగినగర్ మీద బుడమేరు విరుచుకుపడింది. వరద ఉధృతి తగ్గడంతోఇరిగేషన్ అధికారులు గండ్లను పూడుస్తున్నారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.మరోవైపు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లు గురించి నారా లోకేష్.. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గండ్లు పూడ్చివేత పనులను పర్యవేక్షించడానికి బుడమేరు వద్దకు లోకేష్ బయలుదేరి వెళ్లారు. మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. వరద బాధితులకు ఉదయమే ఇళ్లకు వెళ్లి 1200 మంది టీడీపీ కార్యకర్తలు టిఫిన్, పాలు అందజేశారు. వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అకాల వర్షాల వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగిందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున మైలవరం, ఎగువ ప్రాంతమైన ఖమ్మం ఏరియాలో వర్షాలు పడటం వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. కొండపల్లి శాంతినగర్ ఎర్రబడ్జి వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందన్నారు. దయచేసి చెరువుల గండ్లను తక్షణమే పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. అలానే బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తను గొల్లపూడి మార్కెట్ యార్డులో ఉన్నానని, జక్కంపూడి కాలనీలోని వరద బాధితులకు ఆహారాన్ని పంపించే పనిలో నిమగ్నమై ఉన్నానన్నారు. అత్యవసరమైతే తనకు ఫోన్ చేయాలని వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- గణేష్ ఉత్సవాలు,మిలాద్-ఉన్-నబీ వేదుకలు...
- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
- అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు..సీ.పీ కల్మేశ్వర్...
- మంటపాల వద్ద సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు...









**కబురు న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 04 :** ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి,మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.అనంతరం కలెక్టర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జరిపి కీలక సూచనలు చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు,మిలాద్ ఉన్ నబీ సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు,అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు,శాంతి కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు,మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ,తమ అభిప్రాయాలను వెల్లడించారు.శాంతియుత వాతావరణంలో,భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని,రోడ్ల మరమ్మతులు,శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎంతో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని,ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని,జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు.గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక ఒకేసారి వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎవరకు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.మండపాలకు ప్రభుత్వం తరపున ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నందున,మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి,ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు.షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు.ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా,ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు.భారీ శబ్దాల వల్ల చిన్నారులు,వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద శబ్ద కాలుష్యం కలిగేలా డీ.జే సౌండ్లతో హోరెత్తించకుండా భక్తి పాటలు,భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు.వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని,గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్,లైటింగ్ వ్యవస్థ,అత్యవసర వైద్యం,తాగునీరు,బారికేడింగ్,ట్రాఫిక్ క్రమబద్దీకరణ,పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని,నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు,వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని,ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.చెరువులు,గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గణేష్ ఉత్సవాలు,జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు.ప్రజలు ఎలాంటి అపోహలు,వదంతులను నమ్మకూడదని,ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ పరస్పరం సహకరించుకుంటూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.కాగా,సమస్యాత్మక ప్రాంతాలు,ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని,ఒక్క నిజామాబాద్ నగరంలోనే ఈసారి సుమారు 750 పైచిలుకు సీ.సీ కెమెరాలు నెలకొల్పుతున్నామని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు.అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరివారు కనీసం ఒకటైన సీ.సీ కెమెరాను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు.మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు.సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని,ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని,వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని,ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,డిప్యూటీ మేయర్ ఇద్రీస్,అదనపు డీసీపీలు కోటేశ్వర్ రావు, బస్వారెడ్డి,ఆర్డీఓలు అంబదాస్ రాజేశ్వర్,రాజాగౌడ్,నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు,శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థిని రక్షిత మృతి పై విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలి...

### - ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం వినతి..

**కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్04..** నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ లో గల వ్యవసాయ పాలిటెక్నిక్ లో మొదటి సంవత్సర విద్యార్థిని రక్షిత మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి నిజ నిజాలు నిగ్గు తేల్చాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బోధన్ ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న రక్షిత మృతదేహం శనివారం ఉదయం హాస్టల్ బాత్రూంలో ఉరికి వేలాడుతూ ఉందని, కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థిని తల్లిదండ్రులు వచ్చేదాకా అగాకుండా బోధన్ ఆసుపత్రికి మృతదేహం తరలించారని, అదేవిధంగా విద్యార్థిని చనిపోయే ముందు హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, టెక్నికల్ కారణాల వలన అది డిలీట్ అయిందని కారణాలు చెప్పడం పలు అనుమానాలకు దారితీసిందని, విద్యార్థులకు పాఠాలు చెప్పే అనేకమంది మహిళా లెక్చరర్స్ ఉండగా పురుషులనే ఎందుకు వార్డెన్ గా నియమించారని, లోపల ఏం జరిగిందో విషయాలను బయట చెప్పకుండా మొదటి సంవత్సరం విద్యార్థులను అదే రోజు ఇంటికి పంపించడం మరిన్ని అనుమానాలకు దారితీసిందని, కావున విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఘటన వివరాలను తెలుసుకోవడానికి వెళ్లిన విద్యార్థి సంఘ నాయకుల పైన కేసులు నమోదు చేయడం జరిగిందని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు నడిపింటి కార్తీక్, పివైఎల్ నాయకులు సుధాకర్, పిడిఎస్యూ నాయకులు రాహుల్, అనిల్, ఆకాష్, లక్ష్మణ్, ఓంకార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ప్రత్యేక పూజలు...

**కబురు న్యూస్,బోధన్ సెప్టెంబర్04..** బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శ్రీ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరశైవ సమాజ్ భజన మండలి సభ్యులు శ్రావణ మాసంలో



ప్రతిరోజు శ్రీ చక్రేశ్వర శివాలయంలో గాథా భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో శ్రావణమాసం ముగింపు ఉత్సవాన్ని వీరశైవ భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అర్చన, అభిషేక, అలంకర వస్త్ర సమర్పణ, బిల్వార్చన, ధూప దీప నైవేద్య సమర్పణ గాథాభజన, అభంగ్ నిర్వహించి మంగళహారతితో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం భజన మండలి తరపున పలువురికి శాలువాతో సత్కరించారు. ఆలయానికి విచ్చేసిన పెద్ద ఎత్తున భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీరశైవ భజన మండలి సభ్యులు నర్సింగ్ అప్ప, శంకర్ అప్ప, యాదవ్ రావు పటేల్, విఠల్ అప్ప, దిగంబర గురూజీ, పురాణే అజయ్ కుమార్, ప్రభు అప్ప, మోహన్ రావు, శివకుమార్, సిరిగిరి మాధవరావు, లక్ష్మణ్ పటేల్, మహిళా భక్తులు కమలాబాయి, గంగాసాగర్, జయశ్రీ, నందా భాయి, లావణ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా కష్టపడి చదవాలి.. జిల్లా కలెక్టర్








### - సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ అశిష్ సంగ్వాన్




కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 4

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిందని విద్యార్థులు పోటీ ప్రపంచంతో పోటీపడేలా క్రమశిక్షణతో చదివి సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల, కల్కి చెరువు, పార్క్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, పిడిఎస్ స్టాక్ కేంద్రాన్ని పరిశీలించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించి అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్య మీద అధిక ప్రాధాన్యత ఇస్తుందని పదవ తరగతి ఫలితాల్లో 100% 10/10 జిపి సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని ఆయన హాస్టల్ నిర్వాహకులకు ఆదేశించారు.

#### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కలెక్టర్

బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మాత శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి జ్వరంతో వచ్చే వారికి రాపిడ్ ఫీవర్ టెస్ట్ నిర్వహించి అవసరమైతే ఎలిసా టెస్ట్ చేసి నిర్ధారణ అయితే వెంటనే డెంగ్యూ ట్రీట్మెంట్ అందించాలని జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నిర్వహకులకు ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని గడువు ముగిసిన మందులను ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అనంతరం మండల లెవెల్ స్టాక్ పాయింట్ ను సందర్శించి స్టాక్ వివరాలను మ్యాన్యువల్ , ఆన్లైన్లో ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని ఆయన ఇన్చార్జికి ఆదేశించారు.

#### కల్కి చెరువు నిర్వహణ సక్రమంగా చేయాలి....

బాన్సువాడ పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ కల్కి చెరువును సందర్శించి చెరువు నిర్వహణ సక్రమంగా చేయాలని వర్షాలతో చెడిపోయిన వాకింగ్ ట్రాక్ను సరిచేసి, చెరువు కట్ట పైన సందర్శికులు సౌకర్యవంతంగా కూర్చుని చెరువు అందాలను వీక్షించేలా ఏర్పాటు చేయాలన్నారు. పార్కులో పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆయన మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు ఆదేశించారు.

#### రహదారుల మరమ్మత్తులకు నివేదికలు అందజేయాలి... కలెక్టర్

బాన్సువాడ డివిజన్ లో అకాల వర్షాలతో దెబ్బతిన్న వంతెనలు కాజ్వేలు, లో లెవెల్ వంతెనలు రహదారులను పరిశీలించి మరమ్మత్తుల కొరకు వెంటనే నివేదికలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రోడ్డు భవనాల, పంచాయతీ రాజ్ మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల భూమి చిత్తడిగా మారి నీరు నిల్వ ఉండి దోమలతో మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపింప చేస్తాయని, గ్రామాలు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలతో వంగిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ తీగలను సరిచేయాలని ఆయన విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టు నీటిని వదిలేటప్పుడు ఆయకట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, తహసిల్దార్ వరప్రసాదరావు, ఎంపీడీవో బశిరుద్దిన్, ఎంఈఓ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంతం వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు గంగాధర్, మోహన్, గజానంద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం యజ్ఞంలా సాగాలి

### - శరీర, అవయవ దానాలపై అపోహలు వద్దు

### - సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్

కబురు న్యూస్ కరీంనగర్:, సెప్టెంబర్ 4:-

మరణానంతరం నేత్రాలు,అవయవాలు, శరీరం మట్టిలో వృధాగా కలసి పోనివ్వ కుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ కోరారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ కిమ్స్ విద్యాసంస్థల్లో ప్రిన్సిపాల్ అర్జున్ రావు అధ్యక్షతన సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ ,శరీర దానాలపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నం చేశారు. నేత్రదానం అంటే మొత్తం కనుగుడ్డు తీయడం కాదని ,కన్ను పైన ఉన్న పల్చని "కార్నియా " అనే పొర మాత్రమేనని అన్నారు. మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించకుండా ఇంటి వద్దనే తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్నియా మార్పిడి కోసం 15 లక్షలకు పైగా అంధులు వేచి తెలిపారు. అందులో 60 శాతం మంది 12 సంవత్సరాల లోపు బాల,బాలికలు ఉండడం అత్యంత విషాదకరమన్నారు. ఈ పరిస్థితుల్లో నేత్రదానం ఒక యజ్ఞంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరు పెద్ద మనస్సుతో ,మానవతా దృక్పథంతో ఆలోచించి మరణానంతరం నేత్రదానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని కోరారు .అవయవ, శరీర దానాలపై అపోహలు తొలగించి, సమాజంలో వాటికున్న అవశ్యకత వివరించారు..ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ గత 16 సంవత్సరాలుగా అవయవ, శరీర దానాలపై విశేష కృషి చేస్తుండడంఅభినందనీయం అన్నారు.తమ సేవలతో ఎందరో అంధులకు వెలుగులు ప్రసాదించారని వారన్నారు.మార్కెట్టులో కోట్లు పోసినా లభించని శరీరభాగాలు,మరణాంతరం మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడి మానవజన్మ సార్ధకం చేసుకోవాలని కోరారు.సదాశయ ఫౌండేషన్ సలహాదారులు, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర నాయకుడు తాడూరు కరుణాకర్ మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ 2008 నుండి అవయవ, శరీర దానాలపై విశేష కృషి చేస్తున్నదని,వీరి కృషిని గుర్తించి ఈ మధ్యనే రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో జాతీయ అవయవ, శరీరదాన సదస్సుకు ఆహ్వానించి సత్కరించారని,ఆ సదస్సు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి హాజరవడం ప్రశంసనీయమని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం, ఆర్థిక పరిపుష్టి కలిగిన సమాజం యువతి, యువకుల ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. అందువల్ల చదువులు, భవిష్యత్తు ఆశలే లక్ష్యం కాకుండా, అంథత్వ నివారణ ఉద్యమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి మాట్లాడుతూ తమ ప్రయత్నాల మూలంగా ఓదెల లాంటి మారుమూల మండలంలో ప్రజలు చైతన్యం చెంది 180 మందికి పైగా నేత్ర,అవయవదానాలను చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఓదెల, అబ్బిడిపల్లి గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో మరణించిన ప్రతి వ్యక్తి నేత్ర దానం చేయాలని తీర్మానించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కిమ్స్ కళాశాలల వైస్ చైర్మన్, ప్రిన్సిపాల్ పక్షోత్సవాల కరపత్రం ఆవిష్కరించారు.

# పంట పొలాలు నష్టపోకుండా వరదనీరును అరికట్టాలి



కబురు న్యూస్ నిజాంపేట్ ప్రతినిది....

నిజాంపేట మండల పరిధిలోని గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామం ప్రధాన రహదారి వెంబడి వెళుతున్న వరద నీరు తమ పంట పొలాలు నష్టపోతున్నామని పంట పొలాలు నష్టపోకుండా వడ్ల బ్రహ్మాచారి ఇంటి వెనక నుండి తన ఇంటికి ఎలాంటి ప్రమాదం జరగకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని రైతులు అన్నారు. వారు మాట్లాడుతూ వర్షాకాలంలో గాని అకాల వర్షాలకు గాని గ్రామం నుంచి వచ్చే నీరు నేరుగా పంట పొలాలలో ప్రవహించడంతో దాదాపు 70 ఎకరాల పంట నష్టం జరుగుతుందని రైతులు వాపోయారు. పంట పొలాలు నష్టపోకుండా గ్రామ చివరన ఉన్న వడ్ల బ్రహ్మాచారి ఇంటి వెనక నుండి సీసీలతో కాలువనిర్మానం చేపడితే ఎవరికి ప్రమాదం జరగకుండా సులభతరం అవుతుందని వారన్నారు. కార్యక్రమంలో బిజ్జా సంపత్ , దాసు, కొమురయ్య ,సిద్ధ రాములు, రామచంద్ర రెడ్డి ,సుగుణమ్మ ,చోటే మియా , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సందర్శన...

## సి ఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభించిన జువ్వాడి



కబురు న్యూస్ కోరుట్ల: సెప్టెంబర్ 4

కోరుట్ల పట్టణంలో గల గడి ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఎస్ ఎం సి కమిటీ చైర్మెన్ పోతుగంటి మంగ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం నాయకులు పుప్పాల ప్రభాకర్ సంఘ లింగం మండల విద్యాధికారి గంగుల నరేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు పూర్ణచందర్, సురేందర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కల్లూరు బ్రిడ్జి సందర్శించిన జువ్వాడి నర్సింగరావు



కబురు న్యూస్న్యూస్ కోరుట్ల: సెప్టెంబర్4

కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్లూరు బ్రిడ్జిని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి బ్రిడ్జి కారణంగా పైడిమడుగు మాదాపూర్ జోగినిపల్లి సర్పరాజు పల్లి గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ సత్యనారాయణ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి వైస్ ఛైర్మెన్ వెంకటేష్ గౌడ్ ఎంబేరి నాగభూషణం నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ కరుణాకర్ రావు ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కల్లూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సొసైటీ చైర్మన్ అంతిమయాత్రలో పాల్గొన్న పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి



కబురు న్యూస్ బాన్సువాడ సెప్టెంబర్ 4





నసురుల్లాబాద్ మండలంలోని బైరాపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ గౌడ్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం సొసైటీ చైర్మన్ అంతిమయాత్రలో పాల్గొని దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో మాజీ జడ్పీటిసి ద్రోణవల్లి సతీష్, కాంగ్రెస్ నాయకులు నందు పటేల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్కురికి సోమనాథ సమాధి టూరిస్టు స్పాట్‌గా అభివృద్ధి చేయాలి

కబురు న్యూస్ (పాలకుర్తి ప్రతినిధి):
కల్యాణంలోని పాల్కురికి సోమనాథ గడ్డిగెను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వ్యక్తిగత కార్యదర్శి మహంతేశ్ బీరాదార్ తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం కర్ణాటకలోని రామనగర జిల్లా మాగడి తాలూకాలోని కల్యా గ్రామంలోని పాల్కురికి సోమనాథ గడ్డిగె (సమాధి)ని మంత్రి మహంతేష్ సందర్శించారు. తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు సమాధి పొందిన ప్రదేశం కలదు .పాల్కురికి సోమనాథుడు బసవ పురాణాన్ని తెలుగులో రచించాడు, బసవన్న యొక్క పౌరాణిక చరిత్ర, గొప్ప సామాజిక – ఆధ్యాత్మిక తత్వవేత్త కర్ణాటక. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం మంత్రికి నివేదిక అందజేస్తానని మహంతేశ్ మీడియాకు తెలిపారు. పాల్కురికి సోమనాథ గడ్డిగే అభివృద్ధిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని అన్నారు. పాల్కురికి సోమనాథ కవి తెలంగాణలో



జన్మించినందున తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డితో మాట్లాడాలని సిద్ధరామయ్య భావిస్తున్నారని తెలిపారు. మరికొద్దిసేపట్లో హెచ్‌కే పాటిల్ బృందం, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వీ సోమన్నతో కలిసి తెలంగాణలోని జనగాం జిల్లాలోని పాలకుర్తి గ్రామాన్ని సందర్శించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ బృందం పాలకుర్తిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పాల్కురికి సోమనాథ స్మృతి వనం మరియు ఇతర నిర్మాణాలను చూస్తుంది. ఆ తర్వాత బసవన్న లింగైక్య స్థలమైన



పాలకుర్తి, సోమనాథుని జన్మస్థలం కూడల సంగమం దృష్ట్యా కల్యాణాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ఈ బృందం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో చర్చించి ప్రణాళికను రూపొందించనుంది. మహంతేష్ వెంట మారన్న, సాహితీ పాలనేత్ర, పరమశివయ్య ఉన్నారు. పాలకుర్తి సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణతో మాగాడి జర్నలిస్టు మారన్న దొడ్డబాణగారే విశేషాలను పంచుకున్నారు.

# ఖమ్మంలో జరిగిన దాడికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

**-కాంగ్రెస్ పార్టీపై బురద చల్లందుకే గులాబీ పార్టీ కుట్ర :కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**

కబురు న్యూస్ ( పాలకుర్తి ప్రతినిధి):
గులాబీ గుండాలే ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని కాంగ్రెస్ పార్టీ దాడి చేసిందని ప్రచారం చేసుకోవడాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఖండించారు. బుధవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో సహాయక చర్యలు చేపట్టే క్రమంలో గులాబీ పార్టీలోని ఓ గుంపు దాడి చేసిందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు వర్గానికి చెందిన కార్యకర్తలతో మరొక వర్గం ఘర్షణకు దిగిందని, విషయం తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీపై



బురద జల్లడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. మా నాయకుడు లేని సమయంలో మీ పెత్తనం ఏంటని మరో గులాబీ వర్గం ఘర్షణకు దిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వరద బాధితులను ఆదుకునేందుకు అప్రమత్తంగా ఉంటూ సహాయక చర్యలు చేపట్టుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సహాయక చర్యలు చేపడుతుంటే జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ పార్టీపై గులాబీ గుండాలు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సహాయక చర్యలు చేపట్టడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదని అన్నారు. గులాబి గుండాల దాడులతో కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవు పలికారు. దాడులు చేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి లేదని, ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండడమే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల లక్ష్యమన్నారు. ఇప్పటికైనా గులాబీ గుండాలు కాంగ్రెస్ పార్టీపై చేసే విమర్శలను మానుకోవాలని హితవు పలికారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**– హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్**

(కబురు న్యూస్ ప్రతినిధి జమ్మికుంట)
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నదని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యం చెందినవారికి వారి కుటుంబాలకు భరోసాగా సిఎం,ఆర్,ఎఫ్ చెక్కులు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన నిరుపేదలందరికి సహాయం అందుతుందన్నారు.ప్రజల కోసం, రాష్ట్ర



ప్రభుత్వం ఇంక కొని సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఈరవెన్ను పల్లె వైద్యశాల

**-ఎమ్మెల్యే చొరవ చూపాలి**

కబురు న్యూస్ (పాలకుర్తి ప్రతినిధి):



జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం శిథిలావస్థకు చేరింది. కూలెందుకు సిద్ధంగా ఉన్న ఈ భవనంలోనే పల్లె వైద్యశాల కూడా నిర్వహిస్తున్నారు. సిబ్బంది నిత్యం బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. భవనం పూర్తిగా రంగు మారి వర్షాలకు నాని గోడలు పగులు ఏర్పడ్డాయి. ఇటీవల పై పెచ్చులూడి కింద పడ్డాయి. ప్రమాదం కూడా తప్పింది. గర్భిణీలు, చిన్నారులకు టీకాలు ఇచ్చే సమయంలో పై పెచ్చులు ఊడితే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని సిబ్బంది వాపోతున్నారు. పాలకులు, అధికారులు చొరవ తీసుకొని శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**-అందజేసిన కాంగ్రెస్ లీడర్ కోలా వేణు**

కబురు న్యూస్ (పాలకుర్తి ప్రతినిధి):



బుధవారం రోజు పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో అనపర్తి రమేష్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటని ,వారిని పరామర్శించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు 3000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామం అధ్యక్షుడు కోలా వేణు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కోల వేణు తో పాటు గోనె కుమార్, అనపర్తి యాకయ్య, అనపర్తి బాబు, అనపర్తి యాకూబ్, అనపర్తి సోమయ్య ,అనపర్తి శ్రీకాంత్, అనపర్తి సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వరద ప్రాంతాలకు పార్టీ కార్యకర్తలను తరలించాలి !

కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 4

నష్టం కోట్లలో ఉంది. వరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాల పరిస్థితి దుర్భరంగా ఉంది. వరదల నుంచి బయటపడ్డ జనం ఇప్పుడు ఆర్తిగా సాయం కోసం ఎదురు చూస్తున్నారు. సర్వస్వం కోల్పోయిన వారు బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారు. బురద నిండిన తమ ఇళ్లను చూసి బోరుమంటున్నారు. కొందరి ఇళ్లు పాక్షింగానూ.. కొందరి ఇళ్లు పూర్తిగానూ కొట్టుకు పోయాయి. కట్టుబట్టలతో మాత్రమే మిగిలారు. ఓ రకంగా చెప్పాలంటే జీవచ్ఛవాల్లా ఉన్నారు. వీరిని తక్షణం ఆదుకోవాల్సిన అసవరం ఉంది. బాధ్యతా ఉంది. ఇది ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, ప్రముఖులపై ఉంది. విరాళాలతో పాటు సేవకు కూడా ముందుకు రావాలి. అలాగే వారికి యుద్ధప్రాతిపదికన తాత్కాలికంగా ఇళ్లను నిర్మించే పని కూడా చేపట్టాలి. మరోమారు వరదలు రాకుండా ఉన్న స్థలాలలను గుర్తించి ఇళ్లు కట్టి ఇవ్వాలి. ఎందుకంటే ఇప్పుడే మనమంతా మానవ్తం ప్రదర్శించాలి. మనం తింటున్న తిండి ఒంటబట్టాలంటే వరదల్లో దెబ్బతిన్న వారిని ఆదుకోవాలి. మందబలం ఉందంటున్న అన్ని పార్టీలు తమ కార్యకర్తలను రంగంలోకి దింపాలి. బిఆర్ఎస్, బిజెపి, అధికార కాంగ్రెస్ పార్టీలు ఇరు తెలుగు రాష్ట్రాల్లో వరదల్లో దెబ్బతిన్న గ్రామాలకు తమ కార్యకర్తలను తరలించాలి. వారితో పాటే తిండి , వంట సామాగ్రిని తరలించాలి. చేతివాటం ప్రదర్శించని వారిని ఎంపిక చేసి తరలిస్తే నిజాయితీగా పనిచేస్తారు. వారంతా అక్కడే ఉండి సహాయక చర్యల్లో పాల్గొనేలా చేయాలి. అలా చేసేలా ఆదేశాలు ఇవ్వాలి. తోటి మానవులకు అండగా ఉన్నామన్న భరోసా ఇవ్వాలి. ఇకపోతే మనిషిలోతు వరదల్లో మునిగిపోయి తిండీతిప్పలు లేకుండా ఇబ్బందుల్లో ఉన్న వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభుత్వం ఓ వైపు సాయం చేస్తున్నప్పటికీ ఇంకా అక్కడక్కడా సాయం అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బుడమేరు వాగు పొంగడంతో విజయవాడ సిటీలోని కీలక ప్రాంతాలు నీట మునిగాయి. మొదటి ఫ్లోర్ వరకు మునిగిపోయి ఉన్నాయి. ఎక్కడా కరెంట్ లేదు.. పిల్లలకు తాగడానికి పాలు లేవు. వృద్ధులు, వ్యాధిగ్రస్తులు నిద్రాహారాలు లేక అల్లాడిపోతున్నారు.

ఎక్కడికి వెళ్లాలన్నా మనిషిలోతు వరద, బోటు అడిగితే కిలోమీటర్‌కి మనిషికి వెయ్యి రూపాయలు అడుగుతున్నారు. పునరావాస శిబిరాలు ఎక్కడున్నాయో తెలియడం లేదని వాపోతున్నారు. హెలిక్యాప్టర్ల నుంచి అన్నం పార్శిళ్లు బురదలో విసిరేస్తే తీసుకోవడం, వ్యాన్ దగ్గర నీళ్ల బాటిళ్లు, అన్నం కోసం కొట్టుకోవడం లాంటి దృశ్యాలు పరిస్థితికి అద్దం



పడుతున్నాయి. ఇక ఖమ్మం జిల్లాలలో మరీ దారుణ పరిస్థితులు ఉన్నాయి. మున్నేరుకు ముంపు వచ్చి మూడ్రోజులవుతున్నా మురుగును తొలగించేనాథుడే కరువయ్యాడు. కట్టుబట్టలతో ఉన్న బాధితులకు పస్తులు తప్పడం లేదు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు అక్కడక్కడ కనిపిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో బాధితుల కనీస అవసరాలను పట్టించుకోవట్లేదు. ఖమ్మంలోని బొక్కలగడ్డ, మంచికంటినగర్, వెంకటేశ్వర నగర్, మాణిక్యనగర్, మోతీనగర్, గణెళిష్‌నగర్, ధ్వంసలాపురం తదితర ప్రాంతాల్లో ఇండ్లన్నీ బురద మయంగా మారాయి. ఇండ్లలో బురదను శుభ్రం చేయడానికి కనీసం నీళ్లు కూడా సరఫరా చేయడం లేదు. కార్పొరేషన్ అధికారులు ట్యాంకర్లను ఏర్పాటు చేసినా సరిపడా నీళ్లు అందుబాటులోలేక ఇబ్బంది పడుతున్నారు. ఇంతవరకు విద్యుత్తును పునరుద్ధరించలేదు. విద్యుత్ స్తంభాలు విరిగి, తీగలు భూమిమీదనే వేలాడుతున్నవి. చీకట్లో పాములు, తేళ్లు ఇండ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు భయపడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది ట్రాక్టర్లను ఏర్పాటు చేయకపోవడం వల్ల తడిసిన బియ్యంను రోడ్లమీదనే పోయడంతో వాసన వస్తున్నాయి. కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం లేదు. అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు ఏర్పాటు చేయవలసి ఉంది. లారీల కార్యాలయ ఆవరణలో సుమారు 200 లారీలు మునిగిపోగా, వీటి మరమ్మతులకు ఒక్కొక్క లారీకి సుమారు రూ.లక్ష ఖర్చు అవుతుందని యజమానులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాల పరిస్థితి కూడా ఇలాగే ఉన్నది. వరదలకు ఇంట్లోని వస్తువులతో పాటు సరుకులు కూడా కొట్టుకు పోయాయి. ఇక్కడ ఊరికో అధికారిని పెట్టి ప్రత్యేకంగా వారి సమస్యలను గుర్తించి సాయం చేస్తే తప్ప వారు కోలుకోలేని దుర్భర పరిస్థితి ఉంది. వరదలు వచ్చి మా బతుకులు నీళ్లలోనే ఉన్నా మమ్ములను కాపాడేవాడే లేరా అని ఎదురు చూస్తున్న బాధితులకు మనమంతా ఉన్నామన్న భరోసా ఇవ్వాలి. బురదను కడుక్కోవడానికి నీళ్లు కూడా లేవు. బట్టలను ఉతుక్కోవడానికి మళ్లీ మున్నేరుకే వెలుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు తెలంగాణ అతలాకుతులమైంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ఇండ్లలోకి వరద నీరు చొచ్చుకు రావడంతో ఇంట్లోని నిత్యావసర వస్తువులు, బియ్యం, పప్పులు, దుస్తులు పనికిరాకుండా పోయాయి. కనీసం తాగడానికి నీరు, తినడానికి ఆహారం దొరకని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు వేడుకుం టున్నారు. ఈ సమయంలో విరాళాలతో పాటు బాధిత ప్రాంతాలకు వెళ్లి ఆదుకునే ఆపన్న హస్తం కావాలి. తమకు భారీగా కార్యకర్తల బలం ఉందని చెప్పుకుంటున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలను వరద ప్రాంతాలకు తరలించాలి. అక్కడే ఉండి బాధితులు మళ్లీ పునర్జన్మ ఎత్తేలా చేయాలి. అప్పుడే తెలుగు రాష్ట్రాల్లో దెబ్బతిన్న వరద ప్రాంతాలు చేతికి వస్తాయి. అధికారులను కూడా అక్కడే విధుల్లో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించేలా చేయాలి. పారిశుద్ధ్య సిబ్బందిని తరలించాలి. ఇలా కనీసం ఓ వారం పదిరోజులు గట్టిగా పనిచేస్తేనే ప్రజలను కాపాడుకోగలమని గుర్తించాలి. ఇందుకు ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తే మంచింది.

## వరదల నుంచి కొంత ఉపశమనం

## పొంచివున్న మరో అల్పపీడనం

### తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం



కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 4

ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు తెరిపినిచ్చాయి. దీంతో కాస్త ఉపశమనం కలిగినా.. మళ్లీ మరో అల్పపీడన గండం పొంచి ఉందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. మరి రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాలకు హెచ్చరికలు పంపింది. గురువారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వల్ల ఏపీలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో ఓ గంటపాటూ భారీ వర్షాలు కురుస్తాయి. ఆ తర్వాత కూడా మోస్తరుగా కురుస్తాయి. ఇవాళ రాయలసీమలో మాత్రం వర్షాలు లేవు. అరేబియా సముద్రంలో గాలి వేగం గంటకు 30 కిలోమీటర్లుగా ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం గంటకు 15 నుంచి 25 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి.భారీ వర్షాలతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరో హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో బుధవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పది మండలాల్లో 6–10 సెంటీమీటర్ల మధ్య, 103 మండలాల్లో 1.5?6 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. సెప్టెంబరు 3 నాటికి 148 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 293 మండలాల్లో అధిక వర్షపాతం రికార్డు అయినట్లు వెల్లడించింది. 170 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఒక్క మండలంలో ఇప్పటికి లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. మెదక్ జిల్లా శంకరంపేటలో అత్యధికంగా 8.8 సెంటీమీటర్ల వర్షపాతం, అదే జిల్లా కుల్చారంలో 8.7, సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్‌లో 8.6, మెదక్ జిల్లా టేక్మల్‌లో 8.1, పాపన్నపేటలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు పేర్కొంది. మరోవైపు సెప్టెంబరు నెలవారీ వర్షపాత అంచనాను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. నెలలో రాష్ట్రంలోని పశ్చిమ, తూర్పు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా, మిగతా జిల్లాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఉదయం నుంచే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల తేలికపాటి జల్లులు కురుస్తుండగా.. మరికొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షం పడుతోంది. ఆఫీసు వేళలు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ అంతటా వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరుగా కురుస్తాయి. ఉత్తర తెలంగాణలో కొన్ని చోట్ల మాత్రం భారీగా వర్షాలు కురిసే అవకాశముంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, సిద్దిపేట, హనుమకొండ, యాదాద్రి జిల్లాలకు భారీ వర్ష సూచన చేసిన అధికారులు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆల్రెడీ మంగళవారం రాత్రి నుంచి తెలంగాణలో వాన పడుతోంది. ఇక హైదరాబాద్‌లోనూ ఇవాళ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం చెప్పింది.

## మేడారం అడవుల్లో టోర్నడోల బీభత్సం

### 50 వేలకు పైగా చెట్లు నేలమట్టం



కబురు న్యూస్, డెస్క్ ములుగు,సెప్టెంబర్4 :

మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్ద ఎత్తున గాలిదుమారం, సుడిగాలులు బీభత్సం సృష్టించడంతో మహావృక్షాలు కిందకూలాయి. ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50 వేలకు పైగా చెట్లు నేలమట్టమయ్యాయి. ఈ నెల 1వ తేదీన పరిశీలనకు వెళ్లిన అధికారులు సుడిగాలి బీభత్సానికి చెట్లు కూలడం చూసి స్థానికులు ఉలిక్కిపడ్డారు. టోర్నడోల కారణంగానే ఈ చెట్లు కూలి ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వృక్షాలు కూడా నేలకు ఒరగడాన్ని బట్టి కనీసం గంటలకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వచ్చి ఉంటాయని తెలిపారు. అయితే 50 వేలకు పైగా చెట్లు కూలిపోవడంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు హైదరాబాదీల దుర్మరణం




కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 4

: అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు హైదరాబాద్ వాసులు మరణించారు. టెక్సాస్ రాష్ట్రంలోని అన్నాలోని రోడ్డు నంబర్ 75లో శుక్రవారం వరుసగా 5 వాహనాలు ఒకదానికొకటి అతి వేగంతో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు. మృతులను హైదరాబాద్‌కు చెందిన ఓరంపాటి ఆర్యన్ రఘునాథ్, ఫారూక్ షేక్, పాలచర్ల లోకేశ్, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్‌గా గుర్తించామని అక్కడి అధికారులు వెల్లడించారు. కార్‌పూలింగ్ ద్వారా ఈ నలుగురు బెన్‌టోన్‌విలలె ప్రాంతానికి వెళ్లేందుకు ఒకే వాహనంలో ఎక్కారని తెలిపారు. వీరు ప్రయాణిస్తున్న వాహనానికి మంటలు అంటుకోవడంతో బయటకు రాలేకపోయినట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో 'ప్రత్యేక విద్యా కమిషన్' ఏర్పాటు.. ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్


కబురు న్యూస్, డెస్క్ :సెప్టెంబర్ 4



తెలంగాణలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 3 ఉత్తర్వులు జారీ చేసింది. ప్రీ ప్రైమరీ నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు సాంకేతిక విద్యతోపాటు సమగ్ర విద్యా విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఛైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. కమిషన్‌లో ఒక చైర్‌పర్సన్‌తోపాటు విద్యా రంగాలలో నైపుణ్యం కలిగిన ముగ్గురు సభ్యులు, విభాగాధిపతి స్థాయి సభ్య కార్యదర్శి ఉంటారు. కమిషన్‌లోని నాన్-అఫీషియల్ సభ్యుల పదవీకాలం నియామకం తేదీ నుంచి రెండేళ్ల వరకు ఉంటుంది. కమిషన్ ఛైర్మన్, సభ్యులను త్వరలో నియమించనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది.విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్టు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తాజాగా విద్యాకమిషన్ ఏర్పాటు చేశారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. మారుతున్న విద్యారంగాన్ని పరిగణనలోకి తీసుకుని తెలంగాణ ప్రభుత్వానికి విధాన రూపకల్పనపై సలహాలు ఇవ్వడం, విద్యారంగంలో థింక్-ట్యాంక్‌గా పనిచేయడం, మేధోమథనం, ఆలోచనలు, ప్రయోగాత్మక అధ్యయనాల ద్వారా విలువను పెంచడం, పాలసీ నోట్స్, మార్గదర్శకాలు, నియమాలు, ఎక్స్‌పోజర్ సందర్శనలను సులభతరం చేయడం కమిషన్ ప్రధాన లక్ష్యంగా అవసరమైన విధానాలను రూపొందించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది.ఖతెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి మరోసారి దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాలు నిర్వహిస్తుంది. ఈ ప్రక్రియ నేటి (సెప్టెంబరు 4వ తేదీ) నుంచి ప్రారంభమై 9వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ వ్యవధిలో రిజిస్ట్రేషన్ చేసుకొని వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. వీరందరికీ సెప్టెంబరు 11న సీట్ల కేటాయింపు ఉంటుందని దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ లింబాద్రి ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోనివారు, చేసుకున్నా సీట్లు పొందని వారు మాత్రమే ఈ ప్రత్యేక విడతలో పాల్గొనేందుకు అర్హులని కన్వీనర్ లింబాద్రి వివరించారు.

# వరదబాధితులకు సాయంగా టాలీవుడ్

## ఇరు రాష్ట్రాలకు కోటి సాయం ప్రకటించిన మెగాస్టార్




కబురు సినిమా సెప్టెంబర్ 04..

దేశంలో ఎప్పుడు, ఎలాంటి కష్టం వచ్చినా టాలీవుడ్ పరిశ్రమ కూడా తనవంతుగా సాయం అందిస్తోంది. గత నెలలో కేరళ వాయనాడ్ వరదల నేపథ్యంలో మొదటగా స్పందించి సాయం అందించింది టాలీవుడ్ మాత్రమే. ఇప్పుడు మన రెండు ఉభయ తెలుగు రాష్ట్రాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు టాలీవుడ్ సెలబ్రిటీలు చాలామంది ముందుకొచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్, సూపర్ స్టార్ మహేష్ బాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ, కథానాయిక అనన్య నాగళ్ల, యాంకర్ స్రవంతి, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ, ఆయ్ మూవీ టీం తమవంతు సాయంగా ప్రకటించగా తాజాగా మెగాస్టార్ చిరంజీవి రూ. 50 లక్షల చొప్పున రెండు తెలుగు రాష్ట్రాలకు రూ. కోటి విరాళం ప్రకటించారు. గత నెలలో వయనాడ్ వరదల నేపథ్యంలోనూ చిరంజీవి ఆ రాష్ట్ర సీఎం సహాయ నిధికి రూ. కోటి ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ.. వరద ప్రభావం వల్ల ప్రజలకు కలిగిన, కలుగుతున్న కష్టాలు నన్ను కలిచివేస్తున్నాయి. పదుల సంఖ్యలో అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నిర్దేశరలో రెండు ప్రభుత్వాలు శాయాశక్తులా పరిస్థితిని మెరుగు పరచడానికి కృషి చేస్తున్నాయి. మనందరం ఏదో విధంగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు రాష్ట్రాల్లో ప్రజల ఉపశమనానికి తోడ్పాటుగా నా వంతు కోటి రూపాయలు సీఎంల రిలీఫ్ ఫండ్‌కు చెరో 50 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాను. ఈ విపత్కర పరిస్థితులు తొందరగా తొలగిపోవాలని, ప్రజలంతా సురక్షితంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అంటూ తన సానుభూతిని తెలియజేశారు.

# దర్శకుడు హరీశ్ శంకర్ పెద్దమనసు

## మిస్టర్ బచ్చన్ ఫెయిల్యూర్‌తో 2కోట్లు వాపస్






కబురు సినిమా సెప్టెంబర్ 04..

మాస్ మహారాజ రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షాక్, మిరపకాయ్ వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను అందుకోలేక పోయింది ఈ చిత్రం. ఇండిపెండెన్స్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాగా.. ఫస్ట్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకోవడమే కాకుండా.. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాల వలన దర్శకుడు హరీశ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ వలన నష్టపోయిన నిర్మాతకు హరీశ్ శంకర్ తన రెమ్యూనరేషన్ నుంచి రూ.2 కోట్లు వెనక్కి ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకుడిగా రూ.10 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు సమాచారం. ఇందులో నుంచే నిర్మాతకు రూ.2 కోట్లు తిరిగి ఇచ్చినట్లు టాక్. అయితే హరీశ్ శంకర్ చేసిన పనికి రవితేజ అభిమానులతో పాటు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించగా.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది.

# హేమ కమిటీ రిపోర్ట్ గురించి అడక్కండి:

## హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య



కబురు సినిమా సెప్టెంబర్ 04..

మలయాళ చిత్రపరిశ్రమలో అవకాశాల పేరుతో 'అడ్జెస్ట్‌మెంట్'పై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై తనను ప్రశ్నించవద్దంటూ సింగర్, హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య స్పష్టంచేశారు. తిరువాన్మియూరులో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా ఆమెను మీడియా జస్టిస్ హేమ కమిషన్‌పై ప్రశ్నలు సంధించింది. దీనికి ఆండ్రియా జెర్మయ్య సమాధానమిస్తూ, చిత్రపరిశ్రమలో మహిళల లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై నో కామెంట్స్, ఈ అంశంలో ఎలాంటి ప్రశ్నలు అడగొద్దు' అంటూ కోరారు. నిజానికి ప్రతి అంశంలో ఎంతో బోల్డ్‌గా స్పందించే నటి ఆండ్రియా.. జస్టిస్ హేమ కమిషన్‌పై మాట్లాడేందుకు నిరాకరించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.

# దేవర నుంచి కొత్త పోస్టర్ విడుదల



కబురు సినిమా సెప్టెంబర్ 04..

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడటంతో వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తుంది చిత్రబృందం. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఫియర్ సాంగ్‌తో పాటు సెకండ్ సింగిల్ చుట్టమల్లే పాటలను విడుదల చేయగా.. ఈ రెండు పాటలు యూట్యూబ్‌లో దూసుకుపోతున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ 'దావుడి' సాంగ్‌ను ఈరోజు సాయంత్రం 5.04 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# శరవేగంగా గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ షూటింగ్

కబురు సినిమా సెప్టెంబర్ 04..



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి అధిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన లుక్ పోస్టర్స్ మంచి స్పందనను రాబట్టుకోగా తాజాగా ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. అయితే.. ఈసినిమాలో ఇప్పటివరకు హీరోయిన్‌ను ఇంకా ఎంపిక చేయలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ కోసం త్రిష(÷సతిబరజీ)ను ఎంపిక చేశారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా పూర్తి చేశారు. త్వరలోనే అజిత్ - త్రిష కాంబినేషన్‌లో తెరకెక్కించే సన్నివేశాలను షూట్ చేసేలా దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ప్లాన్ చేస్తున్నారు.

# 'స్త్రీ2'లో పాట మొదట అంగీకరించలేదు.. ఎందుకంటే: తమన్నా



కబురు సినిమా సెప్టెంబర్ 04..

'జైలర్'లోని "వా.. నువ్వు కావాలయ్యా.." పాట సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పాటలో తమన్నా డ్యాన్స్‌కు ఆడియన్స్‌తో పాటు సినీ ప్రముఖులు కూడా ఫిదా అయ్యారు. తాజా బ్లాక్‌బస్టర్ 'స్త్రీ2'లో 'ఆజ్ కీ రాత్' అంటూ మరోసారి తమన్నా స్పెషల్ సాంగ్‌తో ఆకట్టుకున్నారు. ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండ్ క్రియేట్ చేయడంతో పాటు థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. తాజాగా ఈ పాట గురించి ఆమె ఆసక్తికర విషయాలను పంచుకున్నారు."జైలర్'లో పాట సూపర్ హిట్ అయిన తర్వాత ఒత్తిడికి గురయ్యా. మరోసారి ఇలాంటి పాట చేస్తే ఆ స్థాయిలో హిట్ అవుతుందో లేదో అని భయపడ్డా. 'స్త్రీ2'లో స్పెషల్ సాంగ్ కోసం చిత్రబృందం సంప్రదించగానే ఇదే విషయం చెప్పా. ఆ పాట హిట్ కాకపోతే సినిమాకే రిస్క్ అని చెప్పా. దర్శకుడు నాకు ధైర్యాన్నిచ్చారు. ఈ పాట కూడా కచ్చితంగా అలరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన నమ్మకం చూసి ఈ పాటను ఓకే చేశా" అని చెప్పారు. కథలో కీలకమైన పాత్ర అయితే నిడివి తక్కువున్నా తాను అంగీకరిస్తానని తమన్నా చెప్పారు. అలాంటి పాత్రలు కూడా తనకు గొప్ప గుర్తింపునిచ్చాయన్నారు. మరోవైపు 'స్త్రీ2'లోని 'ఆజ్ కీ రాత్' సాంగ్ యూట్యూబ్‌లో దూసుకుపోతోంది. 200 మిలియన్ల వ్యూస్‌తో రికార్డు సృష్టించింది. సినిమా కూడా రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com